www.aksharadarbar.com
గురువారం 17, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :215 | పేజీలు : 06 | వెల : 05

చర్చకు సిద్ధం

- సెక్యూరిటీ లేకుండా ఎక్కడికైనా రావడానికి రెడీ..
- మూసీ టెండర్ అగ్రిమెంట్ రూ. 141 కోట్లు మాత్రమే..
- 1 లక్షా 50 వేల కోట్లని ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం
- తాము చేపడుతోంది సుందరీకరణ కాదు.. పునరుజ్జీవనం
- పేదలకు మెరుగైన జీవితాన్ని అందించాలన్నదే లక్ష్యం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడి
- బీఆర్ఎస్, బీజేపీలపై నిప్పులు..

02

నిఘా@హారి

అటవీశాఖలో వెహికిల్ డ్రైవర్ హవా..

- వసూళ్ల దందాలో ఆరితేరిన ఉద్యోగి
- టింబర్ డిపోలు, శామిల్ యజమానులే టార్గెట్
- భద్రాద్రి జోన్‌లోని ఐదు జిల్లాల పరిధిలో హల్‌చల్
- నెలనెలా రూ.లక్షల్లో వసూలు.. ఇవ్వకుంటే బెదిరింపులు
- రోజురోజుకూ మితిమీరుతున్న ఆగడాలు
- బెంబేలెత్తుతున్న బాధితులు..
- వృత్తిపరంగా చిరుద్యోగి అయినప్పటికీ ఉన్నతాధికారులకు మించి హవా

02

అటవీశాఖలో ఆ ఉద్యోగి కలెక్షన్ బాగోతం పరాకాష్టకు చేరింది. నిఘా విభాగం వెహికిల్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న అతని ఆగడాలు రోజురోజుకూ మితిమీరుతున్నాయనే ఆరోపణ వినిపిస్తున్నాయి. వసూళ్ల దందాలో ఆరితేరినట్లు తెలుస్తోంది. అధికారుల పేరు చెపుతూ వారి వాహనంలో దర్జాగా తనిఖీల పేరుతో తిరుగుతూ టింబర్ డిపోలు, శామిల్ యజమానులను ఆమ్యామ్యాల కోసం వేధింపులకు గురి చేస్తుండటంతో బాధితులు బెంబేలెత్తుతున్నారు. కట్టె కోత యంత్రాలు, టింబర్ డిపోల్లో కర్రను కొనుగోలు చేసినా, అమ్మకాలు సాగించినా ముడుపులు సమర్పించుకోవాల్సిందే అంటున్నారు. అన్నీ తానై చక్కబెడుతుండటంతో చూసేవారంతా అవాక్కవుతున్నారు. వృత్తిపరంగా చిరుద్యోగి అయినప్పటికీ ఉన్నతాధికారులకు మించి డిపార్ట్‌మెంట్‌లో తన హవా కొనసాగిస్తుండటం ఒకింత విస్మయానికి గురిచేస్తుంది. అధికారులు తమ వసూళ్ల దందా కోసం ఇతన్ని వాడుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో సదరు ఉద్యోగి పట్టపగ్గాలు లేకుండా అటవీశాఖ భద్రాద్రి జోన్ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలో హల్‌చల్ చేస్తున్నట్లు సమాచారం. దసరా సందర్భంగా సార్ వసూళ్లకు అంతేలేదని చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఈ డ్రైవర్ వ్యవహారం ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లోనే తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

ఇసుక లారీ ఢీకొని ఒకరు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

మహదేవపూర్ మండలం బెడ్లూర్ వద్ద ఘటన

05

టాస్క్‌ఫోర్స్ దాడులు

- ఆత్మకూరు, ఐనవోలు, ఇంతేజార్ గంజ్ పీఎస్ పరిధిలో తనిఖీలు
- రూ. 3 లక్షల 21 వేల విలువ గల 123 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత
- ఏడుగురు నిందితుల అరెస్ట్, బియ్యం స్వాధీనం

03

గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళన

05

గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక అవసరాలే ఆమెకు అవసరం. నిరక్షరాస్య గ్రామాల అమాయక ప్రజలే ఆమె టార్గెట్. ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న ఓ కి"లేడి" లోన్లు ఇప్పిస్తానంటూ ఫ్రాడింగ్ కు పాల్పడుతున్న తీరు ఔరా అనిపిస్తుంది. ఆడవాళ్లు అన్ని రంగాల్లో రాణించాలనే నానుడిని ఆదర్శంగా తీసుకున్నదో ఏమో కాని ఈ ఆదర్శ మహిళ కమీషన్ల ఫ్రాడింగ్ రంగాన్ని ఎంచుకున్న తీరు ముక్కున వేలేసుకునేలా చేస్తుంది. ఎంతటి రూల్స్ తెలిసిన మేధావులనైనా సరే తన మాటలతో బురిడీ కొట్టిస్తుండగా ఇందుకు గాను పరకాల పట్టణ కేంద్రంగా ప్రత్యేకమైనా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుంది. అమాయక ప్రజలను కార్యాలయానికే రప్పించుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతుండగా పట్టించుకోవాల్సిన అధికారులు గాఢ నిద్ర నుండి తేరుకోలేకపోతున్న తీరుపై పలు రకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. – అక్షర దర్బార్, కాటారం

కి'లేడి'.. ఫ్రాడింగ్..!

- వేలల్లో బాధితులు .. లక్షల్లో సంపాదన
- పరకాల అడ్డాగా కొనసాగుతున్న పర్వం

ఆమె చేతుల్లోనే ప్రైవేట్ బ్యాంకులు

- కాటారం సబ్ డివిజన్‌లో వందల్లో బాధితులు
- ఎమ్మెల్యేలు, ఆఫీసర్లు తెలుసంటూ బెదిరింపులు

06

- వసూళ్ల దందాలో ఆరితేరిన ఉద్యోగి
- టింబర్ డిపోలు, సామిల్ యజమానులే టార్గెట్
- భద్రాద్రి జోన్‌లోని ఐదు జిల్లాల పరిధిలో హల్‌చల్
- నెలనెలా రూ.లక్షల్లో వసూలు.. ఇవ్వకుంటే బెదిరింపులు
- రోజురోజుకూ మితిమీరుతున్న ఆగడాలు
- బెంబేలెత్తుతున్న బాధితులు..
- వృత్తిపరంగా చిరుద్యోగి అయినప్పటికీ ఉన్నతాధికారులకు మించి హవా..

నిఘా@ హారి

అటవీశాఖలో వెహికిల్ డ్రైవర్ హవా..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: అటవీశాఖలో ఆ ఉద్యోగి కలెక్షన్ బాగోతం పరాకాష్టకు చేరింది. నిఘా విభాగం వెహికిల్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న అతని ఆగడాలు రోజురోజుకూ మితిమీరుతున్నాయనే ఆరోపణ వినిపిస్తున్నాయి. వసూళ్ల దందాలో ఆరితేరినట్లు తెలుస్తోంది. అధికారుల పేరు చెపుతూ వారి వాహనంలో దర్జాగా తనిఖీల పేరుతో తిరుగుతూ టింబర్ డిపోలు, సామిల్ యజమానులను ఆమ్యామ్యాల కోసం వేధింపులకు గురి చేస్తుండటంతో బాధితులు బెంబేలెత్తుతున్నారు. కట్టెకోత యంత్రాలు, టింబర్ డిపోల్లో కర్రను కొనుగోలు చేసినా, అమ్మకాలు సాగించినా ముడుపులు సమర్పించుకోవాల్సిందే అంటున్నారు. అన్నీతానై చక్కబెడుతుండటంతో చూసేవారంతా అవాక్కవుతున్నారు. వృత్తిపరంగా చిరుద్యోగి అయినప్పటికీ ఉన్నతాధికారులకు మించి డిపార్ట్‌మెంట్‌లో తన హవా కొనసాగిస్తుండటం ఒకింత విస్మయానికి గురిచేస్తుంది. అధికారులు తమ వసూళ్ల దందా కోసం ఇతన్ని వాడుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో సదరు ఉద్యోగి పట్టపగ్గాలు లేకుండా అటవీశాఖ భద్రాద్రి జోన్ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలో హల్‌చల్ చేస్తున్నట్లు సమాచారం. దసరా సందర్భంగా సార్ వసూళ్లకు అంతేలేదని చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఈ డ్రైవర్ వ్యవహారం ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లోనే తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

- డ్రైవర్ ను ముందుపెట్టి...

అటవీశాఖ భద్రాద్రి జోన్‌లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలు ఉన్నాయి. చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సీసీఎఫ్) ఆధ్వర్యంలో ఈ ఐదు జిల్లాల్లో తిరుగుతూ విధులు నిర్వహించాల్సిన నిఘా విభాగం బృందం తనిఖీలు చేపట్టాల్సి ఉంటుంది. కలప అక్రమ రవాణాను అరికట్టడంతోపాటు టింబర్ డిపోలు, సామిల్లులపై నిఘా పెడుతుంది. ఈ ఐదు జిల్లాల్లో వందల సంఖ్యలో టింబర్ డిపోలు, సామిల్స్ ఉన్నాయి. ఒక్క హన్మకొండ, వరంగల్ జిల్లా పరిధిలోనే 2 వందలకుపైగా టింబర్ డిపోలు, వందకుపైగా సామిల్స్ ఉన్నాయి. అయితే ఈ టింబర్ డిపోలు, సామిల్లుల్లో లంచాల వసూళ్లకు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల బృందం డ్రైవర్ ను ముందుపెట్టినట్లు తెలుస్తోంది. అటవీశాఖలో వెహికల్స్ డ్రైవర్ల కొరత ఉంది. అయితే ఆమ్ దాన్ ఉంటుందని భావించిన ఈ డ్రైవర్ నిఘా విభాగం వెహికల్ ఎంచుకుని వసూళ్లకు తెగబడుతున్నట్లు సమాచారం.

- ఇష్టారాజ్యం..

ఈక్రమంలోనే భద్రాద్రి జోన్ పరిధిలో తనకు ఎదురేలేదన్నట్లుగా సదరు డ్రైవర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఉన్నతాధికా రుల పేరు చెప్పుకుంటూ వారి వాహనాల్లోనే తిరుగుతూ దర్జాగా వసూళ్ల పర్వానికి తెరలేపినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో టింబర్ డిపో, సామిల్ నుంచి రూ. 20, 30 వేల వరకు, కొన్ని సందర్భాల్లో అంతకుపైగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ లెక్కన ఐదు జిల్లాల్లో కలిపి నెలకు రూ.లక్షల్లో వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారుల అండతోనే డ్రైవర్ సామిల్, టింబర్ డిపోల యజమానులను లంచాల కోసం బెంబేలెత్తిస్తున్నట్లు సమాచారం. ఇటీవల దసరా సందర్భంగా సార్ వసూళ్ల పర్వానికి అంతేలేదని తెలుస్తోంది. ఎలాగూ నిబంధనలన్నీ పాటించడం కుదరదు కనుక.. వాటిలోని లొసుగులను అడ్డుపెట్టుకొని డ్రైవర్ వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తూ చేతివాటం ప్రదర్శిస్తున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిఘా విభాగం వెహికల్ డ్రైవర్ ఆగడాలు అరికట్టాలని కోరుతున్నారు.

చర్చకు సిద్ధం

- సెక్యూరిటీ లేకుండా ఎక్కడికైనా రావడానికి రెడీ..
- మూసీ టెండర్ అగ్రిమెంట్ రూ. 141 కోట్లు మాత్రమే..
- లక్షా 50 వేల కోట్లని ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం
- తాము చేపడుతోంది సుందరీకరణ కాదు.. పునరుజ్జీవనం
- పేదలకు మెరుగైన జీవితాన్ని అందించాలన్నదే లక్ష్యం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: హైదరాబాద్‌లో కాంగ్రెస్ సర్కార్ తలపెట్టిన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుపై వస్తున్న విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గురువారం సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. మూసీ ప్రాజెక్టుపై ప్రజెంటేషన్ ఇచ్చారు. తమ ప్రభుత్వం చేపడుతోంది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ పునరుజ్జీవనం అని రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారని.. మొత్తం 33 బృందాలు అధ్యయనం చేశాయని రేవంత్ రెడ్డి తెలిపారు. పది నెలలుగా అధికారులు నిద్రాహారాలు మానేసి పనిచేస్తున్నారని వివరించారు. రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించే ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం చేపట్టిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. అలాంటి వారిని పట్టించుకుంటే ముందుకు వెళ్లలేమన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో దుర్భర స్థితిలో ఉన్నవారికి మెరుగైన జీవితాన్ని అందించాలనే లక్ష్యంతోనే.. ప్రభుత్వం వెళ్తోందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

ఆ ముగ్గురూ మూసీ ఒడ్డున ఉంటారా..?

మూసీ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న ప్రతిపక్ష నేతలపై కూడా రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఈ క్రమంలోనే.. మూసీ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో మూడు నెలలు నివాసముండి.. అక్కడి పరిస్థితిని అనుభవించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇప్పటికే పలువురు పేదలు ఖాళీ చేశారని.. ఆ ఇళ్లల్లో ఉంటే.. ఆ అద్దెను కూడా తానే కడతానని చెప్పుకొచ్చారు. అవసమైన సౌకర్యాలు కూడా కల్పిస్తామని.. మూడు నెలలు అక్కడే ఉండి రాజకీయం చేయాలన్నారు. అప్పుడు కూడా ప్రస్తుతం ఉన్న పరిస్థితి చాలా బాగుంది అని చెప్తే.. మూసీ ప్రక్షాళన ప్రాజెక్ట్ ఆపేస్తానని చెప్పుకొచ్చారు. ఆపేస్తే టెండర్ అగ్రిమెంట్‌కి నష్టం జరిగితే తన సొంత ఆస్తి అమ్మి కడతా పరిహారం కడతానని తెలిపారు.

అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం

మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు విషయంపై అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వారు కోరితే.. ఎన్ని రోజులైనా అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమని తెలిపారు. అవసరమైతే.. మూసీ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల ఎంపీలు, పర్యావరణవేత్తలు, లీగల్ ఎక్స్‌పర్ట్స్‌ను కూడా అసెంబ్లీ సమావేశాలకు తీసుకొచ్చి వారి విలువైన సలహాలు కూడా తీసుకుంటామని రేవంత్ రెడ్డి వివరించారు. ఏం చేసినా.. ఎలా చేసినా ఈ నగరానికి మంచి భవిష్యత్తును అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవింగ్ కేసులో

ఇద్దరికి జైలు శిక్ష

అక్షర దర్బార్ మల్హర్ : మండలంలోని కొయ్యూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో దొరికిన ఇద్దరు వ్యక్తులను కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లి జిల్లా కోర్ట్ లో హాజరుపరుచగా భూపాలపల్లి జడ్జి అయిన రాంచంద్రం రావు రెండు రోజులు జైలు శిక్ష విధించారని ఎస్ఐ తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ కి విరుద్ధంగా తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు లో కన్విక్షన్ వొచ్చినందుకు ఎస్ఐ, కోర్టు పిసి సతీష్ లను భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే, కాటారం డీస్పీ రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ నాగార్జున రావు అభినందించారు.

గుడుంబా రవాణాదారుల అరెస్ట్

- ఇద్దరిపై కేసు నమోదు
- రెండు బైకులు స్వాధీనం

అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండలం కొప్పుల గ్రామ శివారులో రూట్ వాచ్ చేస్తున్న సమయంలో సూర్యనాయక్ తండా నుండి కొప్పులకు గుడుంబా రవాణా చేస్తున్న సూర్యనాయక్ తండాకు చెందిన బానోత్ నరేష్ , అజ్మీర రాజు అనే ఇద్దరిని అరెస్ట్ చేసి, వారి వద్దనుండి 10 లీటర్ల గుడుంబా, రెండు బైక్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పరకాల సిఐ తాతాజీ తెలిపారు. ఈ రూట్ వాచ్ లో ఎస్సై జ్యోతి, సిబ్బంది అఖిల్, విజయ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పకడ్బందీగా గ్రూప్-1 మెయిన్స్

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష
- ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని ఆదేశాలు

అక్షరదర్బార్, హైదరాబాద్ : ఈనెల 21వ తేదీ నుంచి 27 వరకు జరిగే గ్రూప్ – 1 మెయిన్స్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీచేశారు. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ... గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు నేరుగా పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తారని, సంబంధిత పోలీస్ కమిషనర్లు బందోబస్తు ఏర్పాట్లను చేపడుతారని తెలిపారు. టీజీపీఎస్సీ చైర్మన్ డాక్టర్ ఎం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు జరుగుతుండడంతో.. పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి సూచించారు. డీజీపీ జితేందర్, టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్ తదితరులు తెలిపారు.

తిమ్మంపేట విద్యార్థి ప్రతిభ

అక్షర దర్బార్, దుగ్గొండి : సీఐఎస్సార్ ఎన్ఈటీ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ & ఇండస్ట్రియల్ రీసెర్చ్, నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్) నిర్వహించిన కెమికల్ సైన్స్ ఎంట్రన్స్ ఎగ్జామ్ లో మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన విద్యార్థి మోడెం విక్రమ్ అత్యంత ప్రతిభను కనబరిచి ఆల్ ఇండియాలో 42 ర్యాంక్ సాధించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ రసాయన శాస్త్రంలో సైంటిస్ట్ గా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నానని అన్నారు. కదుపేదరికంలో పుట్టిన తనకు తన తల్లిదండ్రులు ఎంతగానో ప్రోత్సహించడంతో రాణించగలిగానని తెలిపారు.

అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

టాస్క్ ఫోర్స్ దాడులు

- ఆత్మకూరు, ఐనవోలు, ఇంతేజార్ గంజ్ పీఎస్ పరిధిలో తనిఖీలు
- రూ.3 లక్షల 21 వేల విలువ గల 123 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత
- ఏడుగురు నిందితుల అరెస్ట్, బియ్యం స్వాధీనం

అక్షరదర్బార్, హన్మకొండ : హన్మకొండ జిల్లాలోని ఆత్మకూరు, ఐనవోలు మండలాలతోపాటు వరంగల్ నగరంలోని పలు చోట్ల టాస్క్‌ఫోర్స్ అధికారులతోపాటు స్థానిక పోలీసులు దాడులు చేపట్టి అక్రమంగా నిల్వచేసిన, తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఆయా ప్రాంతాల్లో సుమారు రూ. 3 లక్షల 21 వేల విలువ గల 123 క్వింటాళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు.

ఆత్మకూరు పీఎస్ పరిధిలో..

ఆత్మకూరు పీఎస్ పరిధిలోని కామారం గ్రామంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం డంప్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఆత్మకూరు పోలీసులతో కలిసి టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేశారు. రూ. 28 వేల విలువైన మొత్తం 11 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. నిందితులు తక్కల్లపల్లి చిరంజీవి, కంది సమ్మిరెడ్డిని అదుపులోకి తీసుకుని స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని ఆత్మకూర్ పోలీసులకు అప్పగించారు.

ఇంతేజార్ గంజ్ లో..

ఇంతేజార్‌గంజ్ పీఎస్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్, ఇంతేజార్‌గంజ్ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. నిందితులు వనం కృష్ణమూర్తి, గోలి పవన్‌ను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. వీరి నుంచి రూ. 14 వేల విలువగల సుమారు 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఐనవోలులో..

ఐనవోలు పోలీసులతో కలిసి టాస్క్‌ఫోర్స్ బృందం పంథిని గ్రామంలోని శారద పౌల్ట్రీ ఫాంలో తనిఖీలు చేపట్టి అక్రమంగా నిల్వ ఉంచిన 12 క్వింటాళ్ల 43 కిలోల పీడీఎస్ బియ్యం, 72 క్వింటాళ్ల పీడీఎస్ బ్రోకెన్ బియ్యం మొత్తం 84.43 క్వింటాళ్లను స్వాధీనంచేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 2 లక్షల 20 వేలు ఉంటుందని అంచనా వేశారు. స్వాధీనంచేసుకున్న బియ్యంతోపాటు నిందితులు మిర్యాల ధనుంజయ, ఆటో డ్రైవర్ రాజశేఖర్‌ను అదుపులోకి తీసుకొని ఐనవోలు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా పంథిని గ్రామంలోని అభిరామ్ సాయి పౌల్ట్రీ ఫారంలో అక్రమంగా నిల్వ చేసిన 22.88 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ అధికారులు, ఐనవోలు పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. నిందితుడు గరిశాల కర్ణాకర్‌ను అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించారు. పీడీఎస్ బియ్యం విలువ సుమారు రూ.59 వేలు ఉంటుందని అధికారులు చెప్పారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

అక్షర దర్బార్ మల్హర్ : మండలంలోని తాడిచర్ల, కాపురం, మల్లారం గ్రామాల్లో విస్తృతంగా గుడుంబా తయారు చేస్తున్నారనే సమాచారం మేరకు గురువారం గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 8 లీటర్ల నాటుసారా, 20 కిలోల చక్కెర స్వాధీనం చేసుకొని, 600 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేసి, నలుగురిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత గుట్కా, గుడుంబా ఎవరైనా అమ్మినా, తయారు చేసినా.. రవాణా చేసినా చట్ట ప్రకారం శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ దాడుల్లో కాటారం ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య, సిబ్బంది రామచందర్, కోటేశ్వర్, వెంకటరాజు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఆహ్వానం

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, వరంగల్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విద్యార్థినీ, విద్యార్థులకు, యువతీ, యువకులకు ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, అదేవిధంగా షార్ట్ ఫిలింలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన (3) ఫోటోలు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 22వ తేదీలోపు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 x 8 సైజ్ ఫోటోలను వరంగల్ పోలీసు కమిషనరేట్ పీఆర్ఓకు అందజేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం 8712685050 నెంబర్ ద్వారా పీఆర్ఓను సంప్రదించాలన్నారు.

బాణాసంచా విక్రయకేంద్రాలకు దరఖాస్తుల ఆహ్వానం

తాత్కాలిక బాణాసంచా విక్రయాలకు అనుమతి కోసం ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు దరఖాస్తు చేసుకోవాలసిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్‌వోసీతోపాటు, ప్రైవేటు స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే స్థల యజమాని అనుమతి పత్రం, అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం, పక్క నిర్మాణాల్లో ఏర్పాటు చేసుకుంటున్నట్లు అయితే పక్కవారి అనుమతితో పాటు పక్క భవన బ్లూ ప్రింట్ తో పాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆదాలత్ శాఖలో ఎనిమిది వందల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జామ చేసినట్లుగా బ్యాంక్ చాలన్ తో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వాల్మీకి సందేశాలు స్ఫూర్తిదాయకం

అక్షర దర్బార్, భూపాలపల్లి: ఐడీఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించగా, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి సందేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వాల్మీకి, ప్రాచీన భారతీయ సంస్కృతి, సాహిత్యంలో ప్రముఖ వ్యక్తి అని అన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

యువతకు బిజెపిలో ఉజ్వల భవిష్యత్తు

జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి

మంగళవారిపేటలో బిజెపిలోకి చేరికలు

అక్షర దర్బార్, నర్సంపేట: యువతకు బిజెపిలో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం ఖానాపురం మండలం మంగళవారిపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరారు. వారికి రాణా ప్రతాప్ రెడ్డి కమలం కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు అంతా బీజేపీదేనని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని బిజెపి, కాంగ్రెస్ మధ్యే పోటీ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గుడిపుడి రాధాకృష్ణ,ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు , సీనియర్ నాయకులు యాకసాయన్న, పాపయ్య,ఎర్ర కళ్యాని, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు , గోంది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బిజేపీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ప్రతాప్ రెడ్డి

మల్లూర్‌లో ఉచిత చేప పిల్లల పంపిణీ

అక్షర దర్బార్ మల్లూర్ : ప్రభుత్వం మత్స్యకారులను ఆర్థికంగా చేయుతను అందించేందుకు ఉచితంగా చేపల పంపిణీ చేపడుతోంది. ఇందులో భాగంగా మండలంలో గురువారం ప్రభుత్వం అందించే ఉచిత చేపల పంపిణీ కార్యక్రమాన్నీ చేపట్టారు. మండలంలోని తాడిచెర్ల, పెద్దతూండ్ల, కొండంపేట, నాచారం, ఆమె సాన్ పల్లి తదితర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలతోపాటు రుద్రారం, వళ్లెంకుంట, దుబ్బపేట, మల్లారం తదితర గ్రామ పంచాయితిలకు మొత్తం 4.60 లక్షల చేప పిల్లలను పంపిణీ చేపట్టారు. పంపిణీ చేసిన చేపల్లో రవ్వ, బొచ్చ, బంగారు తీగ తదితర రకాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులు, మత్స్యకార సంఘాలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లలను వేస్తున్న మత్స్యకారులు

- కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో ఎక్కడి సమస్యలు అక్కడే..
- గత పదేళ్లుగా తాత్సారం చేసిన ప్రభుత్వం
- ప్రస్తుత మార్కెట్ లో రైతన్నల ధాన్యానికి రక్షణ కరువు
- సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు
- మానుకోట ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్
- కేసముద్రం మార్కెట్ ను మోడల్ మార్కెట్ చేయాలంటున్న రాజకీయ పక్షాలు

మోడల్ మార్కెట్ కలేనా?

అక్షర దర్బార్, కేసముద్రం :

అది జాతీయ మార్కెట్.. ఇది పసుపు ఉత్పత్తులకు ఎనలేని ప్రసిద్ధి చెందింది. దేశంలోనే పసుపును ఎక్కువగా అందించే రెండవ మార్కెట్‌గా దీనికి పేరుంది. స్థానికులు, చుట్టుప్రక్కల గ్రామాలే కాకుండా ఇతర జిల్లాల నుంచి సైతం ఈ మార్కెట్‌కి రైతులు వారివారి ధాన్యాలతో పోటెత్తుతారు. ఇలాంటి తరుణంలో ఆ మార్కెట్‌ను విస్తరించే దిశగా.. గత ప్రభుత్వం మోడల్ మార్కెట్ ఏర్పాటుకు అడుగులు వేసింది. ప్రణాళికలు సైతం సిద్ధం చేసింది. కానీ అకస్మాత్తుగా కొన్ని ఏండ్ల నుంచి అది కార్యరూపం మాత్రం దాల్చడంలేదు.

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి అనేది నల్లేటిమీద నావాలాగే ఉంది. ఏండ్లు గడుస్తున్నా... అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించడం లేదని పలువురు రైతులు ప్రస్తుతం అంటున్న మాట. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో.. కేసముద్రం మార్కెట్‌కు మహార్దశ వస్తుందని భావించినప్పటికీ.. నాటి పాలకులు.. తూతూ మంత్రంగానే చేతులు దులుపుకొని సరిపెట్టారు. మార్కెట్‌లో రైతన్నలకు ఇబ్బందులు కూడా తప్పడం లేదు. పేరుకు నేషనల్ మార్కెట్ అయినప్పటికీ.. వసతుల కల్పనలో మాత్రం అధికారులు,పాలకులు విఫలమవుతూ వస్తూనే ఉన్నారు. అన్నదాతలను అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వం.. అందుకు తగిన చర్యలు తీసుకోవడంలో ఫెయిల్ అవుతూనే ఉన్నారు. రైతన్నలు ఆరుగాలం పండించి తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కూడా తాత్సారం చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. సెలవుల పేరుతో కుంటి సాకులు వెతుక్కుంటూ.. అన్నదాతలను అరిగోసలు పెడుతున్న సందర్భాలు ఇటీవలికాలంలో అనేకం చూశాం.అయితే.. దీనంతటికి ప్రధాన కారణం.. మార్కెట్‌లో వసతలు లేమినే అని చెప్పవచ్చు. ధాన్యం నిల్వకు సరైన వసతులు లేకనే ఈ సమస్య తలెత్తుతుందని తెలుస్తోంది.మోడల్ మార్కెట్‌గా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ రూపాంతరం చెందితే.. ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది...

- మోడల్ మార్కెట్ ఏర్పాటయ్యేనా?

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మోడల్ మార్కెట్‌గా మారితే.. రైతన్నలకు కష్టాలు తీరుతాయి. ధాన్యం నిల్వకు సరైన వసతులు అందుబాటులోకి వస్తాయి. అధికారులు తరుచూ సెలవులు ప్రకటించే వ్యవస్థకు స్వస్తి చెప్పవచ్చు. తెచ్చిన ధాన్యం కూడా నీటిపాలు కాకుండా కాపాడుకొని ఆశించిన ధరకు విక్రయించి.. రైతులు సంతోషంగా ఇంటికి వెళ్లే మార్గాలు అందుబాటులోకి వస్తాయి. మార్కెట్ కమిటీ తీరు కూడా.. మారిపోతుంది. ధాన్యానికి రక్షణ వ్యవస్థ ఏర్పడుతుంది. అధికారులు నిర్లక్ష్యం వీడి నిబద్ధతతో పని చేయగలుగుతారు. మానుకోట జిల్లానే కాక.. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే రైతన్నలకు మోడల్ మార్కెట్ ఎంతగానో ఉపయోగ పడుతోంది. ఇవన్నీ మోడల్ మార్కెట్ ద్వారానే సాధ్యమవుతోంది. కానీ.. అధికారుల నిర్లక్ష్యమో.. ప్రభుత్వ అసమర్ధతో లేక.. మార్కెట్ యంత్రాంగం విఫలం కారణంగానో తెలియని అనేక ప్రశ్నలు రైతుల్లో, స్థానిక నాయకుల్లో మెదులుతున్నాయి. జాతీయ గుర్తింపు ఉన్నప్పటికీ.. ఎందుకు మోడల్ మార్కెట్‌గా రూపాంతరం చెందడం లేదు. ?, జిల్లా స్థాయి అధికారులు సైతం ప్రణాళికలు సిద్ధం చేసి, స్థలం ఖరారు చేసినప్పటికీ.. ఎందుకు కార్యరూపం దాల్చడం లేదు అనే ప్రశ్నలకు సరైన సమాధానం దొరకని పరిస్థితి నేడు.

- ఎమ్మెల్యే చొరవ చూపాలి...

స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ కేసముద్రం మార్కెట్‌పై ప్రత్యేక చొరవ తీసుకోవాలనే డిమాండ్ మండలంలో బలంగా వినిపిస్తోంది. గత ఎమ్మెల్యే మార్కెట్‌కు సందర్శనకు వచ్చి.. కమిటీ మీటింగ్‌లో పాల్గొని.. వెళ్లారే తప్ప.. ఏనాడు మార్కెట్ సమస్యలను పట్టించుకోలేదనే విమర్శ ఉంది. ఇలాంటి పరిస్థితిలో.. ప్రజానాయకుడిగా గెలుపొందిన ప్రస్తుత మానుకోట ఎమ్మెల్యే అయినా... కేసముద్రం మార్కెట్‌ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని గిరిజన ఆదివాసీ ఇతర రైతన్నల బాధలను పరిష్కరించాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి మోడల్ మార్కెట్ అంశాన్ని తీసుకెళ్లాలని పలు రాజకీయ పక్షాలు డిమాండ్ చేస్తున్నాయి....

- కొత్త పాలక వర్గం శ్రద్ధచూపేనా?

రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్.. ఇటీవలి కాలంలో కేసముద్రం మార్కెట్ కమిటీని అనౌన్స్ చేసింది. నూతన చైర్మన్‌గా గంటా సంజీవరెడ్డి ఇటివలే బాధ్యతలు చేపట్టారు. మార్కెట్ కమిటీ అయినా.. మోడల్ మార్కెట్‌గా మార్చడంలో కృషి చేయాలని మండల ప్రజలు, మండల పరిధిలోని రైతన్నలు కోరుతున్నారు. స్థానికత నుంచి రాష్ట్రం వరకు మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండటంతో.. ఈ పాలకవర్గమైన.. కేసముద్రం జాతీయ మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా మార్చడంలో తమవంతు పాత్ర పోషించి... చిరస్థాయిగా ఉండిపోయే విధంగా వారి పాలకవర్గానికి గుర్తింపు తెచ్చుకోవాలని మండల నాయకులు కోరుతున్నారు. మరి పాలకవర్గం.. ఆ దిశగా.. ఏమైనా ప్రయత్నాలు చేస్తుందా... లేక మోడల్ మార్కెట్ కలను... నీరుగార్చుతుందా వేచి చూడాల్సిందే..

కంచెలా పల్లె ప్రకృతి వనం

- లక్షల ప్రజాధనం వృథా..
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

అక్షర దర్బార్, రేగొండ : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి నిర్లక్ష్యం మూలంగా మొక్కలు ఎండిపోయి కంచెగా మారింది. సర్పంచ్ లక్షలు ఖర్చుపెట్టి పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటి పదవి ముగిసే వరకు సంరక్షిస్తే పదవీ కాలం ముగిసిన తర్వాత వచ్చిన ప్రత్యేక అధికారి పర్యవేక్షణ లోపం మూలంగా మొక్కలు ఎండిపోయి కంచెలా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బాధ్యులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వ్యాపారిపై కేసు నమోదు

అక్షర దర్బార్ దుగ్గొండి : నిషేధిత గుట్కా వ్యాపారి పై కేసు నమోదు చేసినట్లు దుగ్గొండి ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. దుగ్గొండి పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్నిబావి గ్రామంలో లావణ్య కిరాణంలో నిషేధిత గుట్కా, అంబర్ పాకెట్స్ విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు షాపులో తనిఖీ చేయగా సుమారు రూ.7500 విలువైన గుట్కా, అంబర్ పాకెట్లు లభించగా సీజ్ చేసి షాప్ యజమాని గొట్టెముక్కల భాస్కర్ పై కేసు నమోదు చేశారు.

మెడికల్ కళాశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి వైద్య కళాశాలను పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అన్నారు. గురువారం కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన వైద్య కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. వైద్య కళాశాలలో 120 మంది బాలికలు, 80 మంది బాలురు వైద్య విద్యను అభ్యసిస్తున్నారని సింగరేణి అధికారులతో చర్చించి అదనంగా రామప్ప కాలనీలో ఒక బ్లాక్, 14 క్వార్టర్లు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కళాశాల భవనాన్ని సంవత్సరం కాలంలో పూర్తి చేయిస్తామని అన్నారు. అధ్యాపకులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిన్ టెండెంట్ నవీన్ కుమార్, సింగరేణి జి యం హబీబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు పేదలకు అందాలి

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాంచందర్

అక్షర దర్బార్, భూపాలపల్లి: ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ ఫలం అట్టడుగు ఉన్న నిరుపేదలకు అందాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పథకాల అమలులో నిర్లక్ష్యం జరిగితే అధికారులపై డిసిప్లినరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.   రుణాలు పొందిన లబ్ధిదారులకు సకాలంలో సబ్సిడీ మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో ఇల్లు లేని నిరుపేద ఎస్సీలకు ఇండ్లు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్ కుమార్ బాబు, రీసెర్చ్ అధికారి వరప్రసాద్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, ఆర్డీఓ మంగిలాల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాంచందర్

ఇసుక లారీ ఢీకొని ఒకరు మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు
- మహదేవపూర్ మండలం బెడ్లూర్ వద్ద ఘటన

లారీ కింద పడి చనిపోయిన వ్యక్తి

అక్షరదర్బార్, మహదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం బెడ్లూర్ ఎల్ అండ్ టీ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... బెడ్లూర్ గ్రామానికి చెందిన దోమల రమేష్ బైక్‌పై వెళ్తుండగా ఇసుక లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి లక్ష్మీనారాయణకు తీవ్ర గాయాలుకాగా స్థానికులు మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిసింది. మహాదేవపుర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బరుపాటి గోపికి రెండో డాక్టరేట్

అక్షరదర్బార్, వరంగల్ : ఏవీవీ జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బరుపాటి గోపి రెండో డాక్టరేట్ పొంది, అరుదైన ఘనత సాధించారు. గతంలో సైకాలజీలో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పొందగా, ప్రస్తుతం ఫిజికల్ ఎడ్యుకేషన్ లో డాక్టరేట్ సాధించారు. రాజస్థాన్ లోని సన్ రైస్ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో గోపికి డాక్టరేట్ ప్రకటించింది. డాక్టర్ నల్లెల్ల శ్రీనివాస్, ప్రొఫెసర్ ప్రభాకర్ రెడ్డి గైడెన్స్ లో ఫిజికల్ ఎడ్యుకేషన్ లో బరుపాటి గోపి పరిశోధక గ్రంథం సమర్పించారు. డాక్టర్ రాజ్ కుమార్ శర్మ, డాక్టర్ వర్తికా చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టాను బుధవారం అందుకున్నారు. ఫిజికల్ డైరెక్టర్‌గా విద్యార్థులను శారీరకంగా, మానసికంగా ఉన్నతులుగా తీర్చిదిద్దుతూ, సైకాలజిస్టుగా లక్షలాదిమందిని మోటివేషన్ క్లాసులతో చైతన్యవంతులను చేస్తూ, సైకాలజీలో, ఫిజికల్ ఎడ్యుకేషన్ లో రెండు డాక్టరేట్‌లు పొందిన బరుపాటి గోపిని పలువురు అభినందించారు.

భూసేకరణకు రైతులు అభ్యంతరం

రైతులతో మాట్లాడుతున్న అధికారులు

అక్షరదర్బార్, మహదేవపూర్ : మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో నేషనల్ హైవే (NH-353)కి సంబంధించి గురువారం అధికారులు భూసేకరణకు సంబంధించి సర్వే నిర్వహించారు. భూములు కోల్పోతున్న రైతులతో మాట్లాడి వాళ్ల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ హెచ్ డీఈఈ కిరణ్ కుమార్, ఏఈలతోపాటు డిప్యూటీ తహసీల్దార్ క్రిష్ణ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ గణేష్ జాదవ్, సర్వేయర్ రాజా రమేష్, ఆర్ ఐ జగన్మోహన్ రెడ్డి జాతీయ రహదారి కింద భూమి కోల్పోతున్న రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా చాలా మంది రైతులు సానుకూలంగా స్పందించి సర్వేకు ఒప్పుకున్నారు. కానీ కొందరు భూసేకరణకు అభ్యంతరం తెలిపారు. దీంతో అధికారులు భూసేకరణ సర్వేను మధ్యలోనే ఆపివేశారు.

23న కేబినెట్ భేటీ

కీలక అంశాలపై మంత్రివర్గం చర్చ

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఖరారరైంది. ఈనెల 23న రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రవర్గం భేటీ కానుంది. 23న సాయంత్రం 4 గంటలకు ఈ సమావేశం జరగనుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రా చట్టబద్దంగా మారడం, హైడ్రా ఏర్పాటును హైకోర్టు సమర్థించడం వంటి అంశాలపై చర్చ జరగనున్నట్లు సమాచారం. అంతేగాక, మూసీ నది ప్రక్షాళన, రైతు భరోసా విధి విధానాలు, శీతాకాల అసెంబ్లీ సమావేశాల నిర్వహణ అంశాలపై డిస్కస్ చేయనున్నట్లు తెలిసింది.

టీ బిసి ప్రజా సంఘం మండల అధ్యక్షుడిగా అనిల్ యాదవ్

అక్షర దర్బార్, సంగెం: తెలంగాణ బిసి ప్రజా సంఘం సంగెం మండల అధ్యక్షుడిగా వేల్పుల అనిల్ యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ గురువారం నియామక పత్రం అందజేశారు. వరంగల్ లో సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు దయ్యాలా ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తిమ్మాపురం గ్రామానికి చెందిన వేల్పుల అనిల్ యాదవ్ ను సంగెం మండల అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వేల్పుల అనిల్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు కల్పించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో బిసి ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య,రాష్ట్ర సెక్రటరీ వాసం సురేష్,రాష్ట్ర మహిళా కార్యదర్శి చిత్తారీ రజిత,వరంగల్ భూపాలపల్లి జిల్లాల అధ్యక్షులు దయ్యాలా ప్రభాకర్,చిత్తారీ సంజీవ,జిల్లా మహిళా కార్యదర్శి మేడిపల్లి శ్రీలత,సిటీ అధ్యక్షులు గోగ్గాలా సాంబయ్య,బిసి నాయకులు మాడిశెట్టి చంధు,తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాదులో గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన

గాంధీభవన్ ముట్టడికి యత్నం..

టీ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తో చర్చలు

జీవో 29 రద్దు చేసి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్

అక్షరదర్బార్, హైదరాబాద్ : జీవో నంబర్ 29 రద్దు చేసి గ్రూప్-1 మెయిన్స్ వాయిదా వేయాలని గ్రూప్ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. బుధవారంరాత్రి అశోక్ నగర్‌లో ధర్నాకు దిగారు. గురువారం గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. అయితే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అభ్యర్థులను చర్చలకు పిలిచారు. దీంతో కొంతమంది గ్రూప్-1 అభ్యర్థుల బృందం మహేశ్ కుమార్ గౌడ్‌తో సమావేశం అయ్యారు. తమ డిమాండ్లను వివరించారు. జీవో 29 రద్దు చేసి పరీక్షలు నిర్వహించాలని కోరారు. పాత జీవో 55 ప్రకారం పరీక్షల జరపాలన్నారు. పాత నోటిఫికేషన్ లో ఇచ్చిన 503 పోస్టులకు కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వవద్దని డిమాండ్ చేశారు. పెంచిన 60 పోస్టుల్లో మాత్రమే కొత్తగా అప్లై చేసుకున్న వారికి అవకాశం కల్పించాలన్నారు. అభ్యర్థుల డిమాండ్లను మహేశ్ కుమార్ గౌడ్ విన్నారు. దీనిపై ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతానని అభ్యర్థులకు హామీ ఇచ్చారు. కాగా కొంత మంది గ్రూప్-1 అభ్యర్థులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు. తమ డిమాండ్లు నెరవేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

కిలేడి.. ఫ్రాడింగ్!



- లోన్లు ఇప్పిస్తానని ఓ లేడీ వసూళ్ల దందా
- వేలల్లో బాధితులు ..లక్షల్లో సంపాదన
- పరకాల అడ్డాగా కొనసాగుతున్న పర్వం
- ఆమె చేతుల్లోనే ప్రైవేట్ బ్యాంకులు
- కాటారం సబ్ డివిజన్లో వందల్లో బాధితులు
- ఎమ్మెల్యేలు,ఆఫీసర్లు తెలుసంటూ బెదిరింపులు

అక్షర దర్బార్,కాటారం : గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక అవసరాలే ఆమెకు అవసరం.నిరక్షరాస్య గ్రామాల అమాయక ప్రజలే ఆమె టార్గెట్.ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న ఓ కి"లేడి" లోన్లు ఇప్పిస్తానంటూ ఫ్రాడింగ్ కు పాల్పడుతున్న తీరు ఔరా అనిపిస్తుంది.ఆడవాళ్లు అన్ని రంగాల్లో రాణించాలనే నానుడిని ఆదర్శంగా తీసుకున్నదో ఏమో కాని ఈ ఆదర్శ మహిళ కమీషన్ల ఫ్రాడింగ్ రంగాన్ని ఎంచుకున్న తీరు ముక్కున వేలేసుకునేలా చేస్తుంది.ఎంతటి రూల్స్ తెలిసిన మేధావులనైనా సరే తన మాటలతో బురిడీ కొట్టిస్తుండగా ఇందుకు గాను పరకాల పట్టణ కేంద్రంగా ప్రత్యేకమైనా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుంది.అమాయక ప్రజలను కార్యాలయానికే రప్పించుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతుండగా పట్టించుకోవాల్సిన అధికారులు గాఢ నిద్ర నుండి తేరుకోలేకపోతున్న తీరుపై పలు రకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

వేలల్లో బాధితులు..లక్షల్లో సంపాదన

కాటారం సబ్ డివిజన్ మండలమైన మహదేవపూర్కు చెందిన ఓ మహిళకు మీకు లోన్ కావాలా అయితే పరకాల కు రండీ అంటూ ఓ ఫోన్ కాల్ వచ్చింది.నిజమేనని నమ్మిన బాధితురాలు పరకాల కు వెళ్లి చూడగా ఆమె గారి ప్రత్యేక కార్యాలయం హంగు,ఆర్భాటం చూసి మాకు లోనొచ్చిందోచ్ అంటూ మురిసిపోయింది.ఇక్కడ లోన్ కావాలంటే 10 మంది చొప్పున ఓ గ్రూప్ గా ఏర్పడాలని అందులోని ఒక్కొక్కరికి రూ.లక్ష మేర లోన్ ఇప్పిస్తామని ఇందుకు గానూ ముందే ఒక్కొక్కరూ రూ.3 వేలు నుంచి రూ.5 వేల వరకు లోన్లను బట్టీ కమీషన్లు ఇవ్వాల్సింది ఉంటుందని నమ్మించింది.ఓకే మేడం అని నమ్మిన సదరు మహిళా మీకంతా లోన్లు ఇప్పిస్తానని తనకు తెలిసిన మహదేవపూర్,భూపాలపల్లి గ్రామాలకు చెందిన సుమారు 50 మంది మహిళలను అక్కడికి తీసుకెళ్లి రూ.3 వేల నుండీ రూ. 5 వేల చొప్పున ఇప్పించగా.. సరే వారంలోగా అందరీ అకౌంట్లలో డబ్బులు పడేలా చేస్తానని భరోసా ఇవ్వడంతో అందరూ ఇంటికి వచ్చేశారు. వారం దాటినా డబ్బులు పడినట్లు మెసేజ్ రాకపోవడంతో ఫోన్ చేయగా రేపు,మాపు అంటూ కాలం వెళ్లదీయసాగింది.దీంతో నెలలు గడిచిన డబ్బులు రాకపోవడంతో సదరు కిలేడిని నిలదీయగా ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండంటూ బెదిరిస్తున్నదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా మహదేవపూర్ లోనే కాకుండా కాటారం,మల్హర్,మహాముత్తారం,పలిమెల మండలాల్లో సుమారు 500 మేర బాధితులు ఉన్నట్లు సమాచారం.ఆమె ముక్కు మెహం తెలియని కాటారం సబ్ డివిజన్ మండలాల్లో నే ఇంతమేర బాధితులు ఉంటే ఆమెకు తెలిసిన పరకాల,భూపాలపల్లి చుట్టు పక్క గ్రామాల బాధితులు ఎంతమేర ఉంటారో మనం అవగతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

ఆమె చేతుల్లోనే ప్రైవేట్ బ్యాంకులు

ఆథరైజ్డ్ బ్యాంకుల్లో రుణాలు ఇవ్వాలంటే సవాలక్ష ప్రాబ్లెమ్స్ ఫేజ్ చేయాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే.అయితే ఇటీవల కాలంలో కొన్ని ప్రైవేట్ బ్యాంకులు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తుండగా అందుకు తగ్గట్టుగా ఏం లేకుండానే రుణాలు ఇప్పిస్తున్న తీరు హాట్ టాపిక్ గా మారుతున్నది.అవి ఆథరైజ్ డ్ నా లేక నకిలీ బ్యాంకులో తెలియదు గానీ సిబిల్ స్కోర్ లేకున్నా,లబ్ధిదారుడి అడ్రస్ సరిగ్గా లేకున్నా,మిగతా ధృవీకరణ డీటైల్స్ ఏం లేకున్నా సరే ఎంచక్కా లోన్లు ఇస్తున్న తీరు ప్రశ్నార్థకంగా మారుతుంది.వీటినే ఆసరాగ తీసుకున్న సదరు మహిళా బ్రోకర్ దందాకు తెరలేపింది.ఆయా ప్రైవేట్ బ్యాంకుల వద్దకు వెళ్లి లోన్లు తీసుకునే ప్రజలను తీసుకొస్తానని మీకింతా,మాకింతా అంటూ ఒప్పందం కుదుర్చుకుంది.దీంతో ఆమె చేతుల్లో బ్యాంకు అధికారులను ఉంచుకుని చక్రం తిప్పుతుండగా అమాయక ప్రజలు బలైపోతున్నారు.కమీషన్ కు ఓ రేట్,ప్రాసెసింగ్ ఛార్జ్ కో రేటంటూ గ్రామీణ ప్రజలను నిలువున దోచుకుంటుండగా వాటి సంబంధిత అధికారులు మిన్నకుండిపోతున్న తీరుపై ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నాకు ఎమ్మెల్యేలు,ఆఫీసర్లు తెలుసు

మా డబ్బులు మాకివ్వండి మేడం అని బాధితులెవరైనా ప్రశ్నిస్తే చాలు రాత్రికి రాత్రే మావాళ్లు వస్తారు ఏమైనా చేస్తారు నాకంతటా ఎమ్మెల్యేలు,ఆఫీర్లు తెలుసంటూ బెదిరింపులకు దిగుతుందని బాధితులు గోడు వెల్లబోసుకుంటున్నారు.ఈ వ్యవస్థనే శాసిస్తున్న నాకు మీరో లెక్కనా అంటూ తిట్లదండకానికి దిగుతుందని బాధితులు చెబుతున్నారు. ఏం చేయాలో తోచక గుట్టుచప్పుడూ కాకుండా గమ్ముగా ఉంటున్నామని ఇలాంటి కిలేడిని అధికారులు వదిలిపెట్టొద్దని బాధితులు వేడుకుంటున్నారు.పట్టించుకోకుంటే కిలేడి ఉచ్చులో పడి చాలా మంది బాధితులు ఏర్పడే అవకాశాలు ఉంటాయని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఆమె బెదిరింపులకు దిగిన కాల్ రికార్డులు,ఆమె కు ఫోన్ పే లో పంపించిన డబ్బుల వివరాలు ఆధారాలుగా ఉన్నాయని అధికారులు జర పట్టించుకోండంటూ బాధితులు వేడుకుంటున్నారు.

గంజాయి తరలిస్తున్న నిందితుల అరెస్ట్

అక్షర దర్బార్,రేగొండ: ఎండు గంజాయిని తరలిస్తున్న వారిని పట్టుకున్నట్లు రేగొండ ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారంతో గురువారం కళ్యాణ్,ముష్క రవితేజ అనే ఇద్దరు యువకులు TG-08-B-9265 నెంబర్ గల హోండా యాక్టివా బ్లాక్ స్కూటీపై 300 గ్రాముల ఎండు గంజాయిని తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో వారిని కొత్తపల్లి క్రాస్ రోడ్ వద్ద అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు ఎండు గంజాయిని ఆంధ్రప్రదేశ్ లోని సీలేరు లో రూ.3500 కు కొనుగోలు చేసి హనుమకొండ లో విక్రయించడానికి తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.పోలీసులు వీరి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు, స్కూటీని సీట్ చేసి ఎన్డిపిఎస్ చట్టం కింద ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను పట్టుకున్న పోలీసులు

అక్రమంగా కేసులు పెడుతున్నారు

పోలీసులపై చర్యలు తీసుకోండి

డీజీపీకి బీఆర్ఎస్ నాయకుల వినతి

అక్షర దర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ నాయకులపై పోలీసులు అక్రమంగా కేసులు పెడుతున్నారని శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గురువారం డీజీపీ జితేందర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెడుతూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. అందరినీ సమానంగా చూడాల్సిన పోలీసులు అధికార పార్టీ నేతల ఒత్తిడితో కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలపై అత్యుత్సాహంతో కేసులు పెడుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరినట్లు తెలిపారు.

మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం

మిషన్ భగీరథ ఎస్ఈ సురేందర్

అక్షర దర్బార్,తొర్రూరు : గ్రామాలలో చేతిపంపులను మరమ్మతులు చేసి మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మిషన్ భగీరథ శాఖ ఎస్ఈ ఎ.సురేందర్ అన్నారు. గురువారం తొర్రూరు, పెద్దవంగర మండలాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన మంచినీరు సక్రమంగా అందించేందుకు గ్రామానికి మంచినీటి సహాయకులను నియమించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే తొర్రూరులో మంచినీటి సహాయకునికి 4 రోజులపాటు చేతిపంపుల నిర్వహణ, నల్లాల లీకేజీలు, బోర్లు, బావులలో ఉన్న మోటర్లు, స్టార్టర్లు, వైర్లు, ఫీజులపై శిక్షణ అందించి వాటి మరమ్మత్తులపై అవగాహన కల్పించి ప్రాక్టీస్ చేపిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఎంపిక చేసి సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ శాఖ ఏఈఈ లు పి.వెంకటేశ్వర రెడ్డి, యాకుబ్ పాషా, నిశాంక్, మంచినీటి సహాయకుల జిల్లా శిక్షకుడు ఎండి. అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఈ సురేందర్